నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES
వరంగల్ మంగళవారం 24-08-2021 సంపుటి : 17 సంచిక : 120 పేజీలు : 08 రూ॥ 5.00

## 24గంటల్లో 354 పాజిటివ్ కేసులు



2లో..

## బీసీ కమిషన్ ఛైర్మన్‌గా కృష్ణమోహన్



2లో..

# విద్యాసంస్థలు ప్రారంభం

## సెప్టెంబర్ 1 నుంచి ప్రత్యక్ష తరగతులు

- కోవిడ్‌తో ఇబ్బందుల్లో విద్యావ్యవస్థ
- ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అనుబంధ రంగాల్లో అయోమయ పరిస్థితి
- అందరి అభిప్రాయాలతోనే ప్రభుత్వ నిర్ణయం
- పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖలదే నిర్వహణ బాధ్యత
- ఆగస్టు నెలాఖరుకు శానిటైజేషన్ పూర్తికి సీఎం ఆదేశం
- నియంత్రణ చర్యలు విధిగా పాటించాలని తల్లిదండ్రులకు సీఎం విజ్ఞప్తి



- విద్యాశాఖ సహా పలు శాఖల మంత్రులు,అధికారులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

**హైదరబాద్,నేటిధాత్రి:** అంగన్ వాడీలతో సహా రాష్ట్రంలోని అన్ని రకాల ప్రయివేట్, ప్రభుత్వ విద్యా సంస్థలను సెప్టెంబర్ 1 వ తేదీ నుంచి పున : ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. కరోనా నేపథ్యంలో మూసివేసిన విద్యాసంస్థలను పున: ప్రారంభించే అంశంపై సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్ లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలు, పట్టణాల్లోని అన్ని విద్యాసంస్థలు, వసతి గృహాలను శుభ్రపరిచి ఆగస్టు 30 లోగా శానిటైజేషన్ చేయాలని పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖల మంత్రులు, అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

### కోవిడ్‌తో ఇబ్బందుల్లో విద్యావ్యవస్థ

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. కరోనా కారణంగా రాష్ట్రంలోని విద్యావ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. విద్యా సంస్థలు మూతపడడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సహా ప్రయివేట్ స్కూల్ టీచర్లు తదితర విద్యా అనుబంధ రంగాల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని ఆయా ప్రభుత్వాలు విద్యాసంస్థల పున: ప్రారంభానికి తీసుకుంటున్న చర్యలను, అనుసరిస్తున్న వ్యూహాలను కూడా సమావేశంలో క్షుణ్ణంగా చర్చించాం. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా పరిస్థితుల పై రాష్ట్ర వైద్యశాఖ అధికారులతో చర్చించాం. గతం కంటే రాష్ట్రంలో కరోనా నియంత్రణలోకి వచ్చిందని వారు నివేదికలు అందించారు. ప్రస్థుతం రాష్ట్రంలో కూడా జన సంచారం మామూలు స్థాయిలోకి వస్తున్నది. అదే సందర్భంలో విద్యాసంస్థలను నిరంతరాయంగా మూసివేయడంతో విద్యార్థినీ విద్యార్థుల్లో ముఖ్యంగా స్కూలు పిల్లల్లో మానసిక వత్తిడి పెరుగుతున్నదని, అది వారి భవిష్యత్తు పై ప్రభావం చూపే పరిస్థితి వున్నదనే అధ్యయనాన్ని వైద్యశాఖ అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

### అందరి అభిప్రాయాలతోనే ప్రభుత్వ నిర్ణయం

సిఎం ఆదేశించారు.

### ఆగస్టు నెలాఖరున శానిటైజేషన్ పూర్తికి సీఎం ఆదేశం

జిల్లా పరిషత్ చైర్మన్లు వారి వారి జిల్లాల్లో, మండలాధ్యక్షులు వారి వారి మండలాల్లో పర్యటించి అన్ని పాఠశాలలు శానిటైజేషన్ చేసి పరిశుభ్రంగా ఉన్నాయో.. లేవో పరిశీలించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లాల డిపీవోలు, జెడ్పీ సీఈవోలు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, డిపీవోలు, ఎంపీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ధారించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ నెల 30 తేదీలోపల ఎట్టి పరిస్థితుల్లో అన్నిరకాల ప్రభుత్వ విద్యాసంస్థల శానిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో..రాష్ట్రంలో కేజి నుంచి పీజీ దాకా, ప్రయివేట్ ప్రభుత్వ విద్యా సంస్థల్లో అన్ని రకాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని, అన్ని రకాల పూర్వాపరాలు పరిశీలించిన మీదట, సమావేశంలో పాల్గొన్న అందరి అభిప్రాయాలను తీసుకుని ,పలు జాగ్రత్తలు తీసుకుంటూ అన్ని రకాల విద్యాసంస్థలను సెప్టెంబర్ 1 నుంచి పున: ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని అని సీఎం కేసిఆర్ తెలిపారు.

### పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖకలదే నిర్వహణ బాధ్యత

ఇన్నాళ్లూ పాఠశాలలు మూతబడి వుండడం వల్ల గ్రామాలు పట్టణాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుధ్యాన్ని తిరిగి సాధారణ స్థాయికి తెచ్చే బాధ్యతను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు తప్పనిసరిగా తీసుకోవాలని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. పాఠశాలలు విద్యాసంస్థల ఆవరణలు పరిశుభ్రంగా పెట్టే బాధ్యత ఆయా గ్రామాల్లోని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లదేనని సీఎం పునరుద్ఘాటించారు. మరో వారం రోజుల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆగస్టు నెలాఖరుకల్లా ప్రత్యేక శ్రద్ధతో మరుగుదొడ్లతో సహా విద్యాసంస్థల ఆవరణలను సోడియం క్లోరైడ్, బ్లీచింగ్ పౌడర్ వంటి రసాయనాలతో పరిశుభ్రంగా తయారు చేయాలన్నారు. విద్యాసంస్థల పరిధిల్లోని నీటి ట్యాంకులను తేటగా కడిగించాలన్నారు.

2లో..

## అక్టోబర్ నాటికి తీవ్రముప్పు

### కేంద్రానికి హెూం శాఖ కమిటి నివేదిక



**దిల్లీ,నేటిధాత్రి:** కరోనా థర్డ్‌వేవ్ అక్టోబర్ నాటికి గరిష్ఠస్థాయికి చేరుకోవచ్చు.. పెద్దల వలే పిల్లలు ప్రభావితం కావొచ్చు.. ఇవి కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచనలు. నిపుణుల బృందం ఈ నివేదికను ప్రధానమంత్రి కార్యాలయానికి సమర్పించినట్లు ఓ వార్త సంస్థ కథనం పేర్కొంది. 'థర్డ్ వేవ్ ప్రిపేర్డ్‌నెస్: చిల్డ్రన్ వల్నరబి లిటీ అండ్ రికవరీ' శీర్షికన వెలువ డిన ఈ నివేదిక అందుబా టులో ఉన్న సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఒకవేళ చిన్నారులు భారీగా కరోనా బారిన పడి, ఆసుపత్రిలో చేరే పరిస్థితి తలెత్తితే.. వైద్య సిబ్బంది, వెం టిలేటర్లు, అంబులెన్సులు వంటి వైద్యసేవలు అవసరానికి తగ్గట్టుగా అందుబాటులో లేవు. అలాగే చికిత్స సమయంలో వైరస్ సోకిన పిల్లలతో ఉండే సంరక్షకులు సురక్షితంగా ఉండేలా కొవిడ్ వార్డుల నిర్మాణం ఉండాలి' అని నిపుణుల బృందం ప్రతిపాదించింది. అలాగే ప్రత్యేక అవసరాలున్న పిల్లలు, ఇతర వ్యాధులతో ఇబ్బందులు పడుతోన్న చిన్నారులకు టీకా

2లో..

## బండి పాదయాత్ర మరోమారు వాయిదా

### ఇప్పటికే రేండుసార్లు వాయిదా



- వరుస వాయిదాలతో శ్రేణుల్లో నిరుత్సాహం
- 28 నుండి ప్రారంభించనున్నట్లు వేల్లడి

**హైదరాబాద్,నేటిధాత్రి:** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర ఈ నెల 28కి వాయిదాపడింది. వాస్తవానికి మంగళవారం నుంచి 'ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభం కావాల్సి ఉండగా..ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్ మృతి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాజపా జాతీయ నాయకత్వం పార్టీ పరంగా సంతాప దినాలుగా ప్రకటించింది. దీంతో 24వ తేదీ వరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకూడదని పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. తొలుత ఈనెల 11 నుంచి పాదయాత్ర చేపట్టాలని సంజయ్ అనుకున్నారు. పార్లమెంటు సమావేశాల్లో కీలక బిల్లుల నేపథ్యంలో తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ విప్ జారీ చేయడంతో అప్పుడు ఆగింది. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరగాల్సిన రక్షాబంధన్ కార్యక్రమం కూడా రద్దయింది. మూడురోజుల పాటు పార్టీ కార్యక్రమాలు ఏవీ ఉండవని సంజయ్ ప్రకటించారు. అంతకుముందు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కల్యాణ్‌సింగ్ చిత్రపటం వద్ద ఆయన నివాళులు అర్పించారు. రామ మందిర నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పదవినే త్యజించిన గొప్ప వ్యక్తి కల్యాణ్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, నేతలు శాంతికుమార్, గూడూరు నారాయణరెడ్డి, మాజీ సైనిక అధికారుల సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర కొత్త

2లో..

## కేంద్రం ఇవ్వకుంటే ఉచితమేక్కడిది..?

### భాజపా ఏమ్మేల్యే రఘునందన్ రావు



**డెస్క్,నేటిధాత్రి:** బంగ్లాదేశ్ కంటే భారత జీడీపీ తక్కువగా ఉందన్న మంత్రి హరీశ్ వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తమ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తోందని చెప్పారు. .అయితే దేశానికి 24 గంటలు కరెంట్ అందిస్తున్న దేశంగా భారత్ ను ప్రపంచ దేశాలు గుర్తించినట్లు 2017 లోనే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారని గుర్తు చేశారని అన్నారు. గూగుల్ లో సెర్చ్ చేస్తే తెలుస్తుందన్నారు. మీరు దీనికి యాడ్ చేసింది..ఉచితం అని మాత్రమేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సాయం చేయకుంటే ఉచిత కరెంటు తెలంగాణ ప్రభుత్వం ఎక్కడి నుంచి ఇస్తోందో చెప్పాలన్నారు. దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు గెలిస్తే..మోటర్లకు మీటర్లు వస్తాయని అప్పుడు తప్పు ప్రచారని..ఎక్కడైనా ఒక్క మీటరు ఉందేమో చూపించాలని ప్రశ్నించారు. కరెంట్ ఇచ్చి ఆడిట్ అడగటం తప్పు ఎలా అవుతోందో హరీశ్ చెప్పాలన్నారు. కరెంట్ ఉత్పత్తికి సంబంధించి ఆడిట్ అడగవద్దా..దేనికైనా ఆడిట్ ఉండాలన్నారు. ఏ రాష్ట్రం దేనికి ఎంత కరెంట్ ఉపయోగించుకుంటుందో తెలుసుకోవలంటే ఆడిట్ అవసరమన్నారు. విద్యుత్ ఎంత ఉపయోగిస్తే..ఆ రాష్ట్రం అంత అభివృద్ధి చెందినట్లు అన్న హరీశ్ అన్నారు కదా.. తెలంగాణ ఎంత కరెంట్ ఉపయోగించుకుంటుందో దానికి బిల్లు చెల్లించండి అని అన్నారు రఘునందన్ రావు. ధనిక రాష్ట్రం కదా..ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. డీఎస్సీ ఎందుకు నిర్వహించలేకపోతున్నారు అని అన్నారు.

# కిషన్‌రెడ్డి వాస్తావాలు మాట్లాడాలి

- కాంట్రిబ్యూషన్‌లో తెలంగాణది ఆరోస్థానం
- బంగ్లాదేశ్‌తో పోటీ పడలేకపోతున్నాం
- పన్నువసూళ్లలో మొదటి స్థానం
- తెలంగాణలో కోతలు లేని కరెంటు
- గుజరాత్‌లో వృద్ధిరేటు 2.56 శాతమే
- తేరాస ఉన్నంత కాలం ప్రథమ స్థానం మనదే



మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. దేశ జీడీపీ కంటే తెలంగాణ జీడీపీ రెట్టింపయిందని చెప్పారు. జీఎస్‌డీపీలో దేశంలో మూడో స్థానం, దక్షిణాదిలో మొదటి స్థానంలో ఉందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ప్రతి ఏడాది ఒక శాతం జీడీపీ పెరుగుతున్నదని వెల్లడించారు. రాష్ట్రంలో సంపద పెరుగుదల, ఆర్థిక పరిస్థితిపై మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ)లో మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.

### కాంట్రిబ్యూషన్‌లో తెలంగాణది ఆరోస్థానం

దేశ జీడీపీకి కాంట్రిబ్యూషన్‌లో తెలంగాణది ఆరోస్థానం అని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు నాలుగు శాతం ఉన్న జీడీపీ ఇప్పుడు 5 శాతానికి పెరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థల నివేదికల నుంచే వివరాలు సేకరించామని చెప్పారు. రాష్ట్రాలు, దేశాల వృద్ధిని పారా మీటర్ల ఆధారంగా లెక్కచేస్తారని తెలిపారు. కరోనా సంవత్సరంలోనూ 2.4 శాతం వృద్ధిరేటు సాధించామని స్పష్టం చేశారు. దేశంలో జీడీపీ మైనస్ 3 శాతం వృద్ధి నమోదయిందని చెప్పారు. సీఎం కేసీఆర్ అవలంభించే విధానాలతోనే తెలంగాణ వృద్ధిరేటు

2లో..

## మూడో ముప్పు ఆలోచనే వద్దు

### సీఎస్ సోమేష్ కుమార్



**హైదరాబాద్,నేటిధాత్రి:** కరోనా థార్డ్ వేవ్ ఆలోచన కూడా రాకూడదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అన్నారు. మూడో ముప్పు రాదని, అయినా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కరోనా థార్డ్ వేవ్ వస్తే ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. జీహెచ్ఎంసీలో కరోనా ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఓల్డ్ సీఐబీ క్వార్టర్స్‌లో వ్యాక్సినేషన్‌ను సీఎస్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నగరంలోని 4846 కాలనీల్లో టీకా తీసుకోని వారి గుర్తిస్తున్నామని చెప్పారు. జీహెచ్ఎంసీలోని ప్రతి కాలనీకి సంబంధించిన షెడ్యూల్ తయారు చేశామని తెలిపారు. వ్యాక్సినేషన్ పూర్తయిన ఇంటికి నీలి రంగు స్టిక్కర్ అతికిస్తున్నామని చెప్పారు. వ్యాక్సినేషన్ డ్రైవ్ వల్ల చాలా మంది టీకా వేయించుకోవాడికి వస్తున్నారని చెప్పారు. భయం వల్లే చాలా మంది టీకాకు దూరంగా ఉన్నారని చెప్పారు. వ్యాక్సినేషన్ పూర్తయిన కాలనీలకు పత్రాలతోపాటు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. 15 రోజుల్లో ప్రతి వ్యక్తికి ఒక డోసు టీకా పూర్తిచేస్తామన్నారు. నగరంలో వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయిన తర్వాత రాష్ట్రమంతటా వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడతమన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి కార్యక్ర మం చేయడంలేదన్నారు.

## అనాథల భద్రత,కుటుంబఏర్పాటు లక్ష్యంగా నూతన విధానం



ముఖ్యమంత్రి కేసిఆర్ వేసిన కేబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం నేడు మహిళా,శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఈ

**హైదరాబాద్,నేటిధాత్రి:** అనాథల కోసం దేశం గర్వించే విధంగా తీసుకొచ్చే నూతన విధానంలో అనాథల సమగ్ర సంరక్షణ, భవిష్యత్, భద్రత, కుటుంబ ఏర్పాటుపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. అనాథలు, అనాథ ఆశ్రమాలు, కోవిడ్ వల్ల అనాథలుగా మారిన వారి సంరక్షణ కోసం రాష్ట్ర గిరిజన, స్త్రీ –శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన

2లో..

## సీఎం దత్తత గ్రామంలో రేవంత్ దీక్ష



**హైదరాబాద్,నేటిధాత్రి:** సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సీఎం దత్తత తీసుకున్న మూడు చింతలపల్లిలో త్వరలో దళిత, గిరిజన దీక్ష చేపడతామని.. ఆ గ్రామం దుస్థితిని మీడియాకు చూపిస్తామన్నారు. గాంధీభవన్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. ఈటల రాజేందర్ అవినీతిపై కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. తెరాస, భాజపావి కొను గోలు

2లో..

# విద్యాసంస్థలు ఓపెన్

మొదటిపేజీ తరువాయి

తరగతి గదులను కడిగించి శానిటైజేషన్ చేయించాలని సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లను సిఎం ఆదేశించారు.

## ఆగస్టు నెలాఖరున శానిటైజేషన్ పూర్తికి సీఎం ఆదేశం

జిల్లా పరిషత్ చైర్మన్లు వారి వారి జిల్లాల్లో, మండలాధ్యక్షులు వారి వారి మండలాల్లో పర్యటించి అన్ని పాఠశాలలు శానిటైజేషన్ చేసి పరిశుభ్రంగా ఉన్నాయో.. లేవో పరిశీలించాలన్నారు. ఈ విషయాన్ని జిల్లాల డిపీవోలు, జెడ్పీ సీఈవోలు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, డిపీవోలు, ఎంపీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ధారించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ నెల 30 తేదీలోపల ఎట్టి పరిస్థితుల్లో అన్నిరకాల ప్రభుత్వ విద్యాసంస్థల శానిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

## నియంత్రణ చర్యలు విధిగా పాటించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి ..

విద్యాసంస్థలు తెరిచిన తర్వాత స్కూళ్లల్లోని విద్యార్థినీ విద్యార్థులకు జ్వర సూచన వుంటే ఆయా స్కూళ్లప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ వెంటనే అతి సమీపంలోని పిహెచ్ సీ కి తీసుకువెళ్లి కొవిడ్ పరీక్షలు నిర్వహించాలని సీఎం తెలిపారు. ఒకవేళ కోవిడ్ నిర్ధారణ అయితే సదరు విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించాలని సూచించారు. హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు శానిటైజేషన్ చేసుకోవడం, మాస్కులను విధిగా ధరించడం వంటి కోవిడ్ నియంత్రణా చర్యలను విధిగా పాటించాలన్నారు. ప్రతి రోజు తమ పిల్లలకు మాస్కులు ధరించేలా, తదితర కోవిడ్ నియంత్రణ విధానాలను పాటించేలా చూసుకోవాలని, తమ పిల్లలను విద్యాసంస్థలకు పంపుతున్న తల్లిదండ్రులను సిఎం కేసిఆర్ కోరారు. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, సీ ఎస్ సోమేష్ కుమార్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగ్ రావు, సీఎం సెక్రటరీలు స్మితా సభర్వాల్, రాజశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణా రావు, పంచాయతీ రాజ్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, సీఎం ఓఎస్డీలు గంగాధర్, ప్రియాంక వర్ఘీస్, టిఎస్ డబ్ల్యుఆర్ఈఐఎస్ కార్యదర్శి రొనాల్డ్ రోస్, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేవసేన, కమిషనర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సయ్యద్ ఉమర్ జలీల్, హెల్త్ డైరక్టర్ శ్రీనివాస రావు, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్ రెడ్డి, టిఎస్ఎంఎస్ ఐడిసి ఎండి చంద్రశేఖర్ రెడ్డి, ఓఎస్డీ పంచాయతీ రాజ్ సత్యనారాయణ రెడ్డి, టిఎంఆర్ఈఐఎస్ కార్యదర్శి షఫీ ఉల్లా పాల్గొన్నారు.

# సిఎం దత్తత గ్రామంలో రేవంత్ దీక్ష

మొదటిపేజీ తరువాయి

రాజకీయాలన్నారు. ఎస్సీలకు ఇచ్చిన హామీని కేసీఆర్ అమలు చేయలేదని.. ఎస్సీలకు ఆయన ఎంత సేవ చేసినా తక్కువేనని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంచి అధికారి అని.. కేసీఆర్ అరాచకాలతోనే ఆయన బయటకు వచ్చారన్నారు. పీసీసీ పూర్తిస్థాయి కమిటీకి ఇంకా సమయముందని.. ప్రజా సమస్యల పోరాటంపైనే ప్రస్తుతం దృష్టి కేంద్రీకరించామని రేవంత్ చెప్పారు.

# బండి పాదయాత్ర మరోమారు వాయిదా

మొదటిపేజీ తరువాయి

తేదీపై సంజయ్ సాయంత్రం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులతో చర్చించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి ఆ వివరాలను తెలియజేశారు. "28న ఉదయం 9 గంటలకు హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్ ఛుగ్, నేతలు డీకే అరుణ, లక్ష్మణ్, రాజాసింగ్ హాజరవుతారు" అని వెల్లడించారు.

# భూ తగాదాల్లో బానోతు కృష్ణ ఆత్మహత్య

**రఘునాథపల్లి,(జనగామ జిల్లా)నేటిధాత్రి:** మండలం,ఆంధ్రతండాకు చెందిన బానోతు కృష్ణ (40) భూతగాధల నేపధ్యంలో ఆత్మహత్య చేసుకున్నాడు. గిరిజనుల డిమాండ్లను అధికారులు, పోలీసులు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.. పోలీసులు స్టేషన్ కి న్యాయం చేయాలని వెళ్లిన మృతుడి తరుపు కుటుంబీకులను పోలీసులు పట్టించుకోలేదని ఆరోపణ బంధువులు చేస్తున్నారు..బానోతు కృష్ణకు చెందిన 2 ఎకరాల 10గుంటలకు సంబంధించి మద్యం తాగిపిచ్చి అక్రమంగా ఎమ్మార్వో కార్యాలయనికి తీసుకెళ్లి బలవంతంగా అక్రమాధారుడు పట్టా చేసుకున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు..అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులకు ఆత్మహత్య చేసుకున్న భూబాధితుడు కృష్ణకు మధ్య వాగ్వాదం జరగ్గా మనస్తాపానికి గురయ్యి కృష్ణ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఈ ఘటన మొత్తం వెనుక ఉండి ఓ టీఆర్ఎస్ నాయకుడు నడిపిస్తున్నాడని,గిరిజన రైతుల భూములపై కన్నేసి, తక్కువ ధరకు కొనుగోళ్లు చేస్తూ గిరిజనులను ఇబ్బందులు పాలుచేస్తున్నాడని మృతుడి తరుపు బంధువులు ఆరోపిస్తున్నారు. వెంటనే భుఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని, కృష్ణ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 2ఎకరాల 10గుంటలను మృతుడి భార్య కవిత పెరు మీద వెంటనే చెయ్యాలని కుటుంబ సభ్యులు, గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

# 24గంటల్లో 354 పాజిటివ్ కేసులు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో గత 24గంటల్లో 74,634 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 354 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 6,55,343కి చేరింది. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. నిన్న కరోనాతో ముగ్గురు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 3,861కి చేరింది. కరోనా బారి నుంచి నిన్న 427 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 6,308 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

# బీసీ కమిషన్ ఛైర్మన్‌గా కృష్ణమోహన్

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో బీసీ కమిషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ కమిషన్ ఛైర్మన్‌గా వకులాభరణం కృష్ణమోహన్ నియమితులయ్యారు. సభ్యులుగా సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పటేల్ నూలి, కె.కిశోర్‌గౌడ్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా వకులాభరణం కృష్ణమోహన్, కిశోర్‌గౌడ్.. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# కిషన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి

మొదటిపేజీ తరువాయి

ఎరుగుతున్నదని చెప్పారు. బంగ్లాదేశ్ కంటే భారత్ వృద్ధిరేటు చాలా తక్కువగా ఉందని ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తించాలన్నారు.

## బంగ్లాదేశ్‌తో పోటీ పడలేకపోతున్నాం

బంగ్లాదేశ్ తలసరి ఆదాయం 1887 డాలర్లు కాగా, భారత్ తలసరి ఆదాయం 1877 డాలర్లని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,37,638గా ఉందన్నారు. ఏడేండ్లలో 3వ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని చెప్పారు. తలసరి ఆదాయాన్ని చూస్తే ఎవరి పనితీరు ఏందో ప్రజల ముందు ఉదని దీనికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర తలసరి ఆదాయం 11.5 శాతం, దేశ తలసరి ఆదాయం 4 శాతం అన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పురోగతి సాధించామన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు దేశంలో 10 స్థానంలో ఉన్నామని, ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నామని చెప్పారు.

## పన్నువసూళ్లలో మొదటి స్థానం

పన్నువసూళ్లలో 11.52 శాతంతో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని చెప్పారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో దేశం వృద్ధిరేటు 3.6 శాతం అయితే.. తెలంగాణ వృద్ధి రేటు 14.3 శాతమన్నారు. తయారీ రంగంలో 72 శాతం, ఐటీ రంగంలో 120 శాతం వృద్ధి రేటు సాధించామని తెలిపారు. ప్రాథమిక రంగంలో రాష్ట్రం దేశంలోనే అత్యంత అభివృద్ధి సాధించిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం, గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంతో అభివృద్ధి సాధిస్తున్నామని చెప్పారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 14.5 శాతం ఎక్కువ వృద్ధిరేటు సాధించామన్నారు.

## కోతలు లేని కరెంటు

పశువుల పెంపకం రంగంలో మూడు రెట్లు, చేపల పెంపకంలో ఆదాయం రెట్టింపు అయిందన్నారు. వరి ఉత్పత్తిలో రూ.9,528 కోట్ల నుంచి రూ.47,440 కోట్లకు ఆదాయం పెరిగింది. తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. దాదాపు 30 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తొమ్మిది నెలల్లోనే కోతలు లేని కరెంటు ఇచ్చే రాష్ట్రంగా ఎదిగామన్నారు. పరిశ్రమలు, సర్వీస్, నిర్మాణ రంగాల్లో అద్భుత ప్రగతి సాధించామన్నారు. కేంద్రానికి ఇచ్చే నిధులు ఎక్కువ.. కేంద్రం మనకు ఇచ్చేది తక్కువ అని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకువచ్చి మాట్లాడితే బాగుంటుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఏ రంగంలో వృద్ధి సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల గురించి కూడా కిషన్ రెడ్డి మాట్లాడాలని చురకలంటించారు. గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెంచి.. రాయితీ తగ్గించారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థ అమ్మకాన్ని కేంద్ర పోత్సహిస్తున్నదని, ఆస్తులు అమ్మడంలోనూ కేంద్రం వృద్ధి సాధించిందని ఎద్దేవా చేశారు.

## గుజరాత్‌లో వృద్ధిరేటు 2.56 శాతమే

ఇతర రాష్ట్రాలకు కేంద్ర నుంచి నిధులు వెళ్తున్నాయని, అయితే రాష్ట్రం నుంచి వెళ్లే నిధులు ఎక్కువని, వచ్చేవి మాత్రం తక్కువని చెప్పారు. గుజరాత్‌లో కేవలం 2.56 శాతం మాత్రమే వృద్ధిరేటు ఉందని చెప్పారు. ప్రధాని సొంత రాష్ట్రంలోనే చాలా తక్కువ వృద్ధిరేటు ఉందన్నారు. నేతలు వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుల విషయంలోనూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అప్పుల పరిమితిని కేంద్రమే నిర్ణయిస్తుందని చెప్పారు. జీఎస్‌డీపీలో 22.83 శాతం అప్పులు తీసుకున్నామని చెప్పారు. మిగతా రాష్ట్రాల్లో అప్పులు పరిమితికి మించి ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర విధానాలు బాగున్నాయి కాబట్టే అద్భుత ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు.

## తేరాస ఉన్నంత కాలం ప్రథమ స్థానం మనదే

కేసీఆర్, టీఆర్ఎస్ ఉన్నన్నాళ్లు రాష్ట్రంలో మొదటి స్థానం తమదేనని చెప్పారు. రెండో స్థానం కోసం కాంగ్రెస్, బీజేపీ పోరాడుతున్నాయని చెప్పారు. ఉద్యోగ ఖాళీల వివరాలు సిద్ధం చేశామని, త్వరలోనే కేబినెట్‌లో నివేదిస్తామన్నారు. ఏ జిల్లా వారికి నష్టం జరగకుండా కసరత్తు చేస్తున్నామని అన్నారు. జిల్లాల వారీగా ఖాళీల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, విద్యుత్ చట్టాలు వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేశామని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో అన్ని దళిత కుటుంబాలకు దళితబంధు అందిస్తామని స్పష్టం చేశారు.

# దళిత బంధును రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అమలు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి




కొడకండ్ల : (జనగామ) నేటిధాత్రి: దళిత బంధును రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒకేసారి అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో దళిత బంధు అమలు చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో, తాసిల్దార్ కు వినతిపత్రం అందించే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అనేక మాయమాటలు చెప్పి , అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని, దళితులకు మూడెకరాల భూమి , డబల్ బెడ్రూమ్ ఇండ్లు, ఇంకా ఎన్నో ఇస్తానని హామీలు ఇచ్చిన కేసీఆర్ ఇచ్చిన మాట తప్పాడని విమర్శించారు. కేవలం హుజురాబాద్ నియోజకవర్గంలో 51 వేల దళితుల ఓట్లు ఉన్నందున ఆ ఓట్లతో అక్కడ ఎన్నికలో గెలవడం కోసమే దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చాడని, నిజంగా సీఎం కేసీఆర్ కు దళితులపై ప్రేమ ఉంటే దళిత బంధు పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒకేసారి అమలు చేయాలని దళిత బంధు తో పాటు, గిరిజన బంధు, బీసీ ,ఓబిసి ఇంకా అన్ని కులాలలోని పేదలకు 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గంలోనే నిధులు, అభివృద్ధి ఎక్కువగా జరుగుతున్నందున పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేయటం వలన నియోజకవర్గానికి దాదాపుగా రెండు వేల కోట్ల నిధులు వస్తాయని, నియోజకవర్గం అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో పోటీ చేయదని హామీ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ప్రీతం, పాలకుర్తి నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ కుమార్, దొమ్మాటి సాంబయ్య, డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ ,జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లా శ్రీరామ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సోమనరసయ్య, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు మసురం రవిందర్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ధర్మరపు భిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాహుల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పల రంగయ్య,దోర్ణం సోమయ్య, ఉపేందర్, గర్లపాటి జగన్మోహనరెడ్డి, నరసింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లబోజు రమేష్, తులసి సోమరాములు ,చింతల రవిందర్,అలకుంట్ల వెంకటయ్య, అందె యకయ్య,కడారి శివారములు,నాయిని కనకయ్య, వనం ఉప్పలయ్య,బత్తుల వెంకన్న,మార్గం రవీందర్,టీ భిక్షం,ఉప్పల వెంకటయ్య, జంపాల శ్రీను, మైదంచెరువు తండా గ్రామపార్టీ అధ్యక్షుడు సిద్దు, గిర్ని తండా గ్రామ అధ్యక్షుడు సుదీర్ నాయక్ , ఉపేందర్, హరిచందర్, రాము, రామన్నగూడెం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కునుసొత్తు విజయ్ నాయక్, మండల నాయకుడు మార్గం వంశీకృష్ణ, కునుసొత్తు నరేందర్ ,పాకాల గ్రామ పార్టీ నాయకుడు కేతిరెడ్డి సోమిరెడ్డి, జగన్ రెడ్డి, ఏడేలీ యాకయ్య, గంగాధర ఎల్లయ్య,బాకీ సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలి



**తొర్రూరు,నేటిధాత్రి:** రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకులు భట్టి విక్రమార్క, పీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డిని తొర్రూరు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టిపిసిసి సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెవిటి సదాకర్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్ లు పార్టీ నాయకులకు పుష్పగుచ్ఛాలు అందించారు. త్వరలో మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సభ నిర్వహించాలని, పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, తొర్రూర్ లో పార్టీ పునర్వైభవానికి తగు కార్యాచరణ రూపొందించాలని కోరారు. తొర్రూర్ లో పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకుంటామని, సంక్షేమ పథకాల అమలు ఇతర విషయాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అధికారులు సహకరించకుండా అధికార పార్టీకి వత్తాసు పలుకితే వారిపై పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు తీసుకుంటామని పీసీసీ చీఫ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో మెజారిటీ అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందడమే మన లక్ష్యం అన్నారు. దళిత బంధు పథకం ప్రారంభం సందర్భంగా హుజూరాబాద్ సభలో సీఎం కేసీఆర్ అన్నీ అబద్ధాలే చెప్పారని ఆరోపించారు. అబద్ధాల పునాదుల మీద బీటలు వారుతున్న గులాబీ కోటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు ఇదే చివరి రాజకీయ ప్రసంగంగా భావిస్తున్నామన్నారు. కేసీఆర్ సభ పెట్టిన స్థలంలోనే కాంగ్రెస్ సభ పెడతామని తెలిపారు. 'ఉద్యమంలో కేసీఆర్ దళితులను ఒక పాచిక లాగా వాడుకున్నారు. హౌసెక్లెస్ రోడ్డులో ప్రపంచమే అబ్బురపడే విధంగా అంబేద్కర్ విగ్రహం పెడతానని చెప్పి ఇప్పటికీ తట్టెడు మట్టి తియ్యలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి మాట తప్పారన్నారు. హౌప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం వల్లే సురేష్ నాయక్- లావణ్య లాంటి విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్నారన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకునేందుకు యత్నించిన వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. దళితులకు అన్యాయం చేసిన వాళ్లలో మొదటి దోషి ముద్దాయిగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్..హౌదళితబంధు సభలో అన్ని అబద్ధాలే చెప్పారు" అని రేవంత్ విమర్శించారు. "అంబేద్కర్ పేరు మీద పెట్టిన ప్రాణహిత చేవెళ్ల గురించి ఏ ఒక్కరోజైనా కేసీఆర్ మాట్లాడారా? మిషన్ కాకతీయ పేరుతో చెరువుల మట్టిని కాంట్రాక్టర్లకు అమ్ముకున్నచరిత్ర టిఆర్ఎస్ ది అని , చెరువుల్లో మట్టిని అమ్ముకొని కోట్ల రూపాయలు ఆ పార్టీ నాయకులు సంపాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టు- మిషన్ కాకతీయ- మిషన్ భగీరథ ప్రాజెక్టులు ప్రజల కోసం కాదు- ప్రజాధనం దోచుకోవడానికే అన్నారు. హౌఏడేళ్ల కాలంలో దళితులకు- గిరిజనులకు ఒక్క పైసా కూడా దక్కలేదని, ఒక్క శాసనసభ స్థానం గెలవడానికి కేసీఆర్ పూర్తిగా దిగజారారని విమర్శించారు. దళితుల కోసం ఉన్న 4వేలకు పైగా ఉన్న సింగిల్ టీచర్ స్కూళ్లను కేసీఆర్ మూసివేయించారని, కేసీఆర్ పాలనలో దళిత- గిరిజనులు విద్య, ఉద్యోగాలకు దూరమయ్యారన్నారు. హౌఆరు నెలల్లోపు ప్రతి దళిత కుటుంబానికీ రూ.10 లక్షలు ఇస్తామంటే మేం ఎక్కడైనా సంతకాలు పెడతామని,హుజురాబాద్‌లో త్వరలో తుపాను రాబోతోందన్నారు. ఆ తుపానులో కేసీఆర్ కొట్టుకుపోతారని జోస్యం చెప్పారు. పీసీసీ అధ్యక్షుని కలిసిన వారిలో ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, వార్డ్ సభ్యులు పబ్బల రాము తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం మండల కన్వీనర్‌గా శివ



**ఐనవోలు,నేటిధాత్రి:** తీన్మార్ మల్లన్న టీం మండల కన్వీనర్ గా బరిగల శివ,కో కన్వీనర్ గా యాకర గణేష్ ను నియమించారు. తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ కన్వీనర్ విజయ్ భాస్కర్,కో కన్వీనర్ రామన్, వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ సందీప్ ఈ కమిటీ ఎన్నికలో ప్రధాన భూమిక పోషించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బరిగల శివ,కో కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ తమను గుర్తించి నియామకాలకు కృషి చేసిన జిల్లా కమిటీ బాద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో తీన్మార్ మల్లన్న టీం పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు.

# బల్దియా కమర్షియల్ కాంప్లెక్స్ గదుల తొలగింపు



**వరంగల్, నేటిధాత్రి:** బల్దియా పురాతన శిధిలావస్థలో ఉన్న కాంప్లెక్స్ లను బల్దియా కాశిబుగ్గ సర్కిల్ ఉప కమిషనర్ జోనా నేతృత్వంలో సోమవారం తొలగింపు జరిగింది. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న వరంగల్ నగరం లోని 2 చోట్ల స్టేషన్ రోడ్ లో పార్క్ కు ఎదురుగా గల 17 కమర్షియల్ కాంప్లెక్స్ గదులు, వరంగల్ ప్రధాన తపా లా కార్యాలయం ఎదురుగా ఉన్న 9 కమర్షియల్ కాంప్లెక్స్ గదులు పాతవై శితిలావస్థలో ఉన్నందున ఆయా కాంప్లెక్స్ గదులను కూల్చడం జరుగుతున్నదని, రెండు రోజుల్లో పూర్తిగా నేలమట్టం చేసి శుభ్రం చేయనున్నట్లు జోనా తెలిపారు. ఈ తొలగింపు కార్యక్రమంలో టి ఓ శాంతి కుమార్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక,అధికారులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..




# అక్టోబర్ నాటికి తీవ్రముప్పు

మొదటిపేజీ తరువాయి

వేయాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసింది. ఇటీవల కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ మాట్లాడుతూ.. కేంద్రం థర్డ్‌వేవ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని, చిన్నపిల్లల వైద్యసేవల వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇంకోపక్క చిన్నారులకు టీకా అందించే దిశగా అడుగులు పడుతున్నాయి. మూడు రోజుల క్రితం అత్యవసర ఆమోదం పొందిన జైడస్ క్యాడిలా.. దేశంలో 12 ఏళ్లు దాటిన వారికి అందుబాటులోకి వచ్చింది. సెప్టెంబర్ మధ్య నుంచి టీకా సరఫరా ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో మనదేశంలో కరోనా సెకండ్ వేవ్ ఏ స్థాయిలో కల్లోలం సృష్టించిందో తెలిసిందే. వైద్య సేవల కొరత, మార్చురీలు, శ్మశానాలు నిండిపోవడం, అంత్యక్రియల కోసం గంటల తరబడి వేచి చూడటం ప్రతి ఒక్కరిని కలచివేసింది. అది తగ్గుముఖం పడుతున్న సమయంలో థర్డ్‌వేవ్ ఆందోళన మొదలైంది. దాంతో ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా వైద్య సదుపాయాల కల్పనకు ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రతి 100 వైరస్ పాజిటివ్ కేసుల్లో 23 మందికి ఆసుపత్రిలో వైద్య సేవలు అందేలా సన్నాహాలు చేయాలని నీతి ఆయోగ్ ప్రభుత్వానికి సూచించింది.

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

మంగళవారం 24-08-2021

# జాతీయ నులిపురుగుల నిర్మూలన సాధిద్దాం

## మండల వైద్యాధికారి డా"రమేష్



**వెల్గటూర్,నేటిధాత్రి:** తేదీ 25.08.2021 నుండి 31.08.2021 వరకు నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ఆల్బెండజోల్ మాత్రను ఒక సంవత్సరం పిల్లల నుండి పందొమ్మిది సంవత్సరాల పిల్లలకు పంపిణీ చేస్తారని తెలిపారు. ఆల్బెండజోల్ 400మి.గ్రా. మాత్ర 1నుండి2సం.రాల పిల్లలకు సగం(1/2) మాత్ర మరియు 2సం.ల నుండి 19సం.రాల పిల్లలకు ఒక(1) మాత్ర ఇవ్వడం జరుగుతుందన్నారు. సిబ్బంది కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. అలాగే కోవిడ్ వ్యాధి బారినపడి ఐసోలేషన్ లో ఉన్న వారికి ఈమాత్ర ఇవ్వరాదని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్గటూర్ పరిధిలో 1సం" నుండి 19సం"ల పిల్లలు 7158 మంది ఉన్నారనీ వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రను ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ విజయలలిత, పద్మ, సీహెచ్ఓ జగన్నాథం, డా.రాంబాబు, డా.రజిత, డా.కిరణ్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

- బహుళ అంతస్తులతో కళ కళ లాడుతున్న అక్రమ కట్టడాలు.
- 600 బంజర్‌లో 300 కు పైనే అక్రమ కట్టడాలు.
- పంచాయతీ చట్టాన్ని తూట్లు పొడిచి అక్రమ నిర్మాణాలు.
- గ్రామపంచాయతీ నిశ్శబ్దం వెనుక కారణంఏమిటి ..?
- గ్రామా పంచాయతీ కి తెల్వకుండానే భవనాలు నిర్మిస్తున్నారా..?
- ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణలపై విచారణ కు అథిషించిన తహసిల్దార్.
- పై పధికారులు ఆదేశిస్తే అక్రమ కట్టడాలు కూల్చి వేస్తాం,పంచాయతీ సెక్రటరీ.



**మహాదేవపూర్,నేటిధాత్రి:** పంచాయతీ చట్టాన్ని తుంగలో తొక్కి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు మండల కేంద్రంలో సర్వేనెంబర్ 600 పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు నిర్వహిస్తున్నప్పటికీ రెవెన్యూ శాఖ గ్రామపంచాయతీ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుండా చూసీచూడనట్టుగా వ్యవహరించడం రెవెన్యూ శాఖ అధికారులు గ్రామంలో అధిక ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వే నంబర్ అయినప్పటికీ రెవెన్యూ అధికారులు తమకేమి పట్టనట్టుగా వ్యవహరించడం వలన ఈరోజు పెద్ద మొత్తంలో 600 సర్వే నెంబర్ ను ఆక్రమించుకొని అలాగే కొంతమంది గుంత కు 25 లక్షల నుండి 18 లక్షల వరకు విక్రయాలు చేయడం ఇతర ప్రాంతాలు ఇతర గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు కొనుగోలు చేసి అక్రమ కట్టడాలను నిర్వహిస్తుండడంతో అక్రమ కట్టడాల తో 600 బంజర్ కళకళలాడుతుంది.మహాదేవపూర్ మండల కేంద్రం నుండి వరంగల్ వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల మండలంలోని అతిపెద్ద ప్రభుత్వ స్థలం కలిగి ఉన్న సర్వే నెంబర్ 600 లో 176. ఎకరాల 30 గుంతల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డు ప్రకారం నమోదయి ఉన్నప్పటికీ గత సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమి అయినందున ఆంధ్ర కు సంబంధించిన పలువురు వ్యాపార నిమిత్తం భూమిని ఆక్రమించుకొని తమ వ్యాపారాన్ని కొనసాగించు కోరడం జరిగింది. ఆంధ్ర కు సంబంధించిన వ్యక్తులు తమ ప్రాంతానికి వెళ్లిపోవడం మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి అలాగే ప్రభుత్వ భూమి కావడం అక్రమార్కులు దానిపై దృష్టి పెట్టి కబ్జా కు గురి చేసే ఈ క్రమంలో పడ్డారు. పలు బడాబాబుల సహాయంతో లావణ్య పట్టాలను కూడా గ్రామం కాని వారు పెద్ద ఎత్తున రెవిన్యూ శాఖ వారితో కుమ్మక్కై పట్టాలను కూడా పొందడం జరిగింది. మరికొంతమంది సరాసరి ప్రభుత్వ భూమిని ఆంధ్ర ప్రాంతం వాళ్లు మాకు ఇచ్చారంటూ పెద్ద ఎత్తున ఆక్రమణకు పాల్పడ్డారు. లవని పటాల ద్వారా ఆక్రమించుకున్న భూమి అలాగే ఆంధ్ర ప్రాంతం వారు మాకు ఇచ్చిన భూమి అంటూ ఆక్రమించుకున్న వారు పెద్ద మొత్తంలో విక్రయాలను మొదలుపెట్టి రోడ్డుకు మొదటి భాగంలో ఇరవై ఐదు లక్షల రూపాయలకు ఒక గంట చొప్పున అలాగే లోపటి భాగంలో ఆక్రమించుకున్న వారు 15 నుండి 18 లక్షల రూపాయల వరకు గుంట చొప్పున విక్రయించారు. ప్రభుత్వ భూమి కొనుగోలు చేసిన ఇతర జిల్లా ఇతర గ్రామానికి సంబంధించిన వ్యక్తులు అక్రమ కట్టడాలను గ్రామపంచాయతీ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టం వచ్చిన రీతిలో బహుళ అంతస్తుల ను నిర్మించుకునే క్రమంలో పడ్డారు ఇప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి నేటి వరకు సర్వే నంబర్ 600 లో దరిదాపు మూడు వందల పైచిలుకు అక్రమ కట్టడాలను నిర్మించుకోవడం జరిగింది ఇప్పటికి మరిన్ని అక్రమ కట్టడాల నిర్మాణలు కొనసాగుతున్నాయి.

### ప్రభుత్వ భూమి 600 బంజర్ లో 300 అక్రమ కట్టడాలు:

మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న ప్రభుత్వ సర్వే నంబర్ 600 సంవత్సరాల తరబడి నుండి ఒకవైపు ఎర్ర చెరువు అనుకొని ఉండి మరోవైపు ముళ్ల కంపలతో నిండి ఉన్న ఆ ప్రభుత్వ భూములు చూస్తుండగానే పెద్ద ఎత్తున ఆక్రమణకు గురై పెద్దపెద్ద భవనాల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ప్రభుత్వ అవసరానికి ఎంతో ఉపయోగం గా ఉండవలసిన ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 600 అక్రమార్కుల చేతిలో ఆక్రమణకు గురై ప్రభుత్వ అవసరాలకు ఒక గుంట భూమి కూడా లేకుండా గత రెండు మూడు సంవత్సరాల నుండి నేటి వరకు 200 అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. అలాగే ప్రస్తుతం వందకు పై చిలుకు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఇంతే కాకుండా గత సంవత్సరాలలో అక్రమంగా నిర్మించిన భవనాల పైన రెండవ అంతస్తు అక్రమ భవన నిర్మాణాలను జోరుగా కొనసాగిస్తూ సర్వేనెంబర్ 600 లో 300 పైచిలుకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగింది.

### ప్రభుత్వ భూమి కి అక్రమ నిర్మాణాలతో కళ వచ్చింది:

మండల కేంద్రంలోని వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల కలిగి ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 600 ముళ్ల కంపలతో చెరువులోని వర్షపు నీటితో ఆహ్లాదాన్ని కలిగించే ఆ బంజరు భూములు అక్రమార్కుల దేగకన్ను పడడంతో పెద్ద ఎత్తున బంజరు భూమిని ఆక్రమించుకొని బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గ్రామ ప్రజలకు అలాగే ప్రభుత్వానికి పలు పథకాల కు సర్వేనెంబర్ 600 లోని భూమిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలు ప్రభుత్వం అక్రమార్కుల ఆక్రమణ బహుళ అంతస్తుల నిర్మాణం వలన నిరాశ చెందాల్సి వస్తుందని చెప్పక తప్పదు. మండల కేంద్రం నుండి వరంగల్ వెళ్ళే ప్రధాన రహదారిలో ని 600 సర్వే నెంబర్ ఇరువైపుల విశాల భవనాలు బహుళ అంతస్తుల ను అక్రమ కట్టడాలను నిర్మించడంతో ప్రభుత్వ భూమి కలిగి ఉన్న బంజరు భూముల ప్రదేశానికి కళ వచ్చి అక్రమ కట్టడాల తో కళకళ లాడుతున్నాయి.

### పంచాయతీ చట్టాన్ని డోంట్ కేర్ అంటు అక్రమ నిర్మాణాలు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 పంచాయతీ చట్టాన్ని అమలు పరచి రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలకు తాగు నివ్వకుండా గ్రామంలోని ప్రతి ఇంటి వివరాలను గ్రామపంచాయతీ లో నమోదయి ఉండాలని నేపథ్యంతో 2018 పంచాయతీ ఆక్ట్ ను పకడ్బందీగా అమలు లోకి తీసుకు రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాయతీ చట్టం నిబంధనలకు లోబడి గ్రామం మండలం మున్సిపాలిటీ లో అక్రమ కట్టడాలు ఉండకుండా చట్టానికి లోబడి నిర్మాణాలను ఏర్పాటు చేసేలా రాష్ట్రమంతా నిర్మాణానికి సంబంధించిన ప్రతి వివరాలు ఈ పంచాయతీ ద్వారా అనుమతి ఇవ్వడం జరుగుతుంది. కానీ మహాదేవపూర్ మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న అధికశాతం ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వే నంబర్ 600 లోని 174 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని విక్రయాలను కొనసాగిస్తూ ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూ దరిదాపు 300 పైచిలుకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. కానీ ఏ ఒక్క భవనానికి ఈ పంచాయతీ ద్వారా ప్రభుత్వ నిబంధనల మేరకు నమోదు కాకపోవడం ప్రభుత్వం అమలు చేసే పంచాయతీ చట్టాన్ని డోంట్ కేర్ అంటు అక్రమ నిర్మాణాలను కొనసాగించడం లో వీరికి మించిన వారు లేరని ప్రభుత్వ నిబంధనలు డోంట్ కేర్ అని అక్రమ నిర్మాణాలు కట్టడం తో వీరికి మరి ఎవరు సాటి లేరు అని మండల కేంద్రంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

### గ్రామపంచాయతీ నిశ్శబ్దం వెనుక కారణం ఏమిటి. పంచాయతీకి తెరవకుండానే అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారా..?:

మండలం కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 600 లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పంచాయతీ చట్టాన్ని విస్మరించి అక్రమార్కులు తమ ఇష్టారాజ్యంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ ఇప్పటివరకు వాటిపై దృష్టి సాధించలేదా పంచాయతీ చట్టానికి లోబడి కట్టడాలను నిర్మించే ఈ విధంగా చూడవలసిన గ్రామపంచాయతీ పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలు నిర్మాణంలో కొనసాగుతున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటో అని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 600 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని గ్రామపంచాయతీ దృష్టిలో ఉన్నప్పటికీ అక్రమార్కులు పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టే క్రమంలో వారిపై చట్టరీత్యా చర్యలు గ్రామపంచాయతీ ఇప్పటివరకు తీసుకోకపోవడం కనీసం అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిని గుర్తించి వారికి నోటీసులు లాంటి జారీ చేయకపోవడం అక్రమ నిర్మాణాలపై గ్రామపంచాయతీ ఎందుకు నిశ్శబ్దం వరిస్తుందో దాని వెనుక కారణం ఏమిటో అని ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రంలో చీమ చిటుక్కుమన్నా గ్రామ పంచాయతీకి సమాచారం అందుతుందని తక్షణమే వాలిపోయే సిబ్బంది మండల కేంద్రంలోని అతిపెద్ద ప్రభుత్వ భూమి కలిగి ఉన్న సర్వే నంబర్లు 300 పైచిలుకు అక్రమ కట్టడాలను నిర్మిస్తున్న ప్పటికీ గ్రామపంచాయతీ తెలవకుండా నే విశాల బహుళ అంతస్థుల భవనాలను ఇలా నిర్మించ గలుగుతున్నారు అన్నది ప్రస్తుత అక్రమ నిర్మాణాల విషయంలో ఒక ప్రశ్నగా మిగిలిపోయింది.

### పై అధికారులు ఆదేశిస్తే అక్రమ కట్టడాలను పూజిస్తాం, పంచాయతీ సెక్రటరీ:

మండల కేంద్రంలోని వరంగల్ ప్రధాన రహదారి వైపు వెళ్లే ఇరుపక్కల ఉన్న ప్రభుత్వ సర్వే నంబర్ 600 అక్రమ నిర్మాణాల విషయమై నేటి ధాత్రి పంచాయతీ కార్యదర్శి రవీందర్ వివరణ కోరగా కార్యదర్శి రవీందర్ 600 సర్వేనెంబర్ లో నిర్వహించబడుతున్న అక్రమ కట్టడాలు ఏది కూడా పంచాయతీ చట్టానికి లోబడి లేవని కట్టడాలను తక్షణమే ఆపివేయాలని పలుమార్లు సూచించినప్పటికీ రాత్రి వేళలో నిర్మాణం చేపడుతున్నారని వారికి గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతి పత్రం లేదని పై అధికారులు కట్టడాలపై ఆదేశాలు జారీ చేస్తే తక్షణమే వాటిని కూల్చి వేస్తామని పంచాయతీ సెక్రటరీ రవీందర్ తెలిపారు.

### మండల కేంద్రంలోనిహా సర్వే నంబర్ 600 లో నిర్మించబడుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణకు ఆదేశించడం జరిగింది, తహసిల్దార్ శ్రీనివాస్:

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆరు వందల సర్వే నెంబర్లు అధిక మొత్తంలో కలిగి ఉండడం భూమిపై అక్రమార్కుల కన్ను బడి ఆక్రమణకు గురై పెద్ద మొత్తాన్ని విక్రయాలు అక్రమ కట్టడాలపై నేటి ధాత్రి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మహదేవ్పూర్ అనే కథనాన్ని ప్రచురించడం జరిగింది ఈ కథనానికి స్పందించిన రెవెన్యూ శాఖ అలాగే స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మండల కేంద్రంలోని వరంగల్ వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూమి పెద్ద ఎత్తున ఆక్రమణ విక్రయాలు అక్రమ కట్టడాల కు సంబంధించి స్థానిక అధికారులకు కు 24 గంటల్లో 600 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో ఆక్రమించుకున్న వారి వివరాలు అలాగే ప్రస్తుతం అక్రమ కట్టడాలు నిర్మించిన వారి వివరాలను తక్షణమే అందజేయాలని అధికారులకు సూచించినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

# పోరాడితే హత్యాయత్నం కేసులా..?



- పేదలపై ప్రభుత్వ జులుం ఆపాలి
- ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దారపు రమేష్
- ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పేదల నిరసన ప్రదర్శన- ఆర్డీవోకు వినతి

**నర్సంపేట,నేటిధాత్రి:** ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిలువనీడ కల్పించాలని పోరాడుతున్న పేదలపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం సిగ్గుచేటని పేదలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా తక్షణమే నివాస స్థలాలు ఇండ్లు నిర్మించి ప్రభుత్వ యంత్రాంగం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దారపు రమేష్, ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సొమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న నర్సంపేట తహసీల్దార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని అని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు స్థానిక ఓంకార్ భవన్ నుండి ప్రధాన రహదారి వెంట ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగ అర్థ అధికార బలం ఉంటే ఏమైనా చేయవచ్చని కెసిఆర్ ప్రభుత్వం నిరూపిస్తుందని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ నర్సంపేటలో ప్రభుత్వ భూములు అనర్హుల ఆధీనంలో ఉన్న పట్టించుకోకుండా పేదలు తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిలువనీడ కావాలని పోరాడితే హత్యాయత్నం కేసులు పెట్టడమే నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అది విస్మరించి పేదలపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అవినీతి అక్రమాలకు అలవాటుపడిన నర్సంపేట తహసిల్దార్ గత మూడు సంవత్సరాలకు పైబడి ప్రభుత్వ భూమిలో రెడ్ మిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తున్న కనీసం పట్టించుకోకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల క్రయ విక్రయాలు జరుగుతున్నా ఏమాత్రం చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఏడు సంవత్సరాలు దాటినా నేటికీ కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించకపోవడం కనీసం గుడిసె వేసుకొని తలదాచుకుందామంటే కూడా అవకాశం ఇవ్వకుండా తప్పుడు కేసులు పెట్టి లాఠీఛార్జి చేసి భయభ్రాంతులకు గురి చేసి ప్రభుత్వం వన్ లో ఉన్న వాళ్ళకే తప్ప లేని వాళ్ళకి కాదు అన్నట్లు వ్యవహరించటం సరైంది కాదన్నారు, ఇప్పటికైనా నా పేదలపై హత్యాయత్నం లాంటి తప్పుడు కేసులు పెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న స్థానిక తహసిల్దార్ రామ్మూర్తి ని తక్షణమే సస్పెండ్ చేయాలని లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ చాలని పేదలు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులతో నిబంధనలతో పేదల భూపోరాటం వెనక్కి తగ్గదని హెచ్చరించారు.

# పిజి తండాలో ఘనంగా తీజ్ పండగ



సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటిధాత్రి: జనగాం జిల్లా , రఘునాథపల్లి మండలం , పొట్టి గుబ్బేడి తండాలో తీజ్ పండుగను గ్రామ సర్పంచ్ జేతురాం ,ఉప సర్పంచ్ మోతిలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు ఆటపాటలతో, నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు .డప్పు చప్పుళ్లతో, డీజే సౌండ్ లతో పీజీ తండా మార్మోగింది. తొమ్మిది రోజుల పాటు కన్నెపిల్లలు పూజలు నిర్వహించి తొమ్మిది రోజుల తర్వాత బుట్టలను నిమజ్జనం చేశారు. సేవలాల్ మహారాజ్ కి నైవేద్యం సమర్పించి, బోగ్ బండార్ పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూగులోతు హాంజ్య, ఐలా , కిష్ట, మాలు, శంకర్, హరి, దుప్ప , రాములు ఆంధ్ర, యాదగిరి ,మోహన్,రవి యూత్ సభ్యులు అనిల్, నరేందర్ ,కిరణ్ ,తిరుపతి, నరేందర్ , భాస్కర్, సురేష్, రాకేష్ ,రాజు గ్రామ ప్రజలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభించిన గండ్ర

## 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులకు కొరకు శంకుస్థాపన

**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించి అదే విధంగా రైతుల సౌకర్యార్థం 500 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన భూపాలపల్లి శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి , డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ.ప్రైవేట్ పరమైన బ్యాంకింగ్ రంగంలో కాకుండా రైతులు ప్రభుత్వం తరపున కోనసాగుతున్న సహకార బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.మహిళ సంఘాలకు రుణం తోపాటు వారు తీసుకున్ని సక్రమంగా రుణం చేసులిస్తున్న వారికి బ్యాంక్ రుణ లాభం నుండి 5% సంఘాల తిరిగి ఇవ్వడం చాలా గొప్ప విషయం.రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది.కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా ఒక సాధారణ వాతావరణం తలపించేలా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తు ఉంది.ఇప్పటికే రైతుల రుణమాఫీ 50వేల లోపు జరిగింది.కాబట్టి ప్రతిపక్ష పార్టీలు వారు, సలహాలు సూచన ప్రాయంగా ఉండాలని, విమర్శలకు దారి తీసే విధంగా ఉండటం సరికాదన్నారు.ఈ రోజు రెవెన్యూ విషయంలో రైతులకు కొద్దిపాటి ఇబ్బంది కలుగుతుంది కానీ రానున్న రోజుల్లో చాలా తేలిక విధానం అమలుకు రానుంది అని ప్రజలు గమనించాలి.పట్టాదారు పాస్ బుక్ ల విషయంలో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ఈ రోజు చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ విషయంలో ఇక్కడి రైతులకు చాలా వరకు సులభం అవ్వుతుందని గుర్తు చేశారు.ఈ బ్యాంక్ లో కేవలం రుణాల విషయమే కాకుండా మహిళ సంఘాల విషయంలో, పాడి పరిశ్రమ,కోళ్లపెంపకం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఈ బ్యాంక్ రుణాలు అందిస్తుంది.చిట్యాల, మొగులపల్లి, టేకుమట్ల మండల రైతులు, ప్రజలు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసీఆర్ ఇటీవలే ప్రవేశ పెట్టిన గొప్ప పథకం దళిత బంధు.చాలా మంది ప్రతిపక్ష పార్టీలు నాయకులు ఈపథకం అమలులో ఉండదని అవాకులు, చివాక్కులు చేస్తుంది. నాడు రైతు బంధు పథకం అసలు సాధ్యమా అన్నారు. ఈ రోజు రైతుకు ఉండబడిన భూమికి ఏవిధమైన పైరవి లేకుండా బ్యాంక్ ఖాతాల్లో పడుతుంది అనే విషయం మరచిపోయి విమర్శలు చేయడం మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాం.



..రైతు బంధు ఏ విధంగా కొనసాగుతుందో ఈ రోజు దళిత సోదర సోదరీ మణులకు చేయూత ఇస్తూ వారు కూడా సమాజంలో ఉన్నత స్థాయిలోచూడాలన్న గొప్ప లక్ష్యం తో మొన్న హుజురాబాద్ వేదికగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కోరిక మేరకు పూర్తి స్థాయిలో అమలు జరుగుతుంది.ఆనాడు ఇచ్చిన హామీ మేరకు ఈ నెల లేదా వచ్చే నెలలో 57సం.రాలు నిండి ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వస్తుంది అని తెలిపారు, ఇప్పటికే దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరుగుతుంది.ఈ సందర్భంగా మహిళ సంఘాల కు రూ.5కోట్ల రుణం మంజూరు చేస్తూ చెక్కును అందజేశారు.ఉన్నత విద్య కోసం, వ్యవసాయం కోసం 2 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 5,50,000 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పియసిఎస్ ఛైర్మన్ లు కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సంపెల్లి నర్సింగ రావు, పూర్ణ చందర్ రెడ్డి, విజ్జన్ రావు డిసిసి డైరెక్టర్ లు దొంగల రమేష్, మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎలాగం రవిరాజు. డిసిసిబి సీఈఓ చిన్నారావు, స్థానిక ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి,రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ లు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి, జోరుక సదయ్య, పియసిఎస్ వైస్ చైర్మన్ ఎరుకుండా గణపతి మరియు డైరెక్టర్ లు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,మండల జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

నేటిధాత్రి

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

24-08-2021 మంగళవారం

# తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:** కలిసి పాఠాలు బోధించిన పోటీ ఉపాధ్యాయురాలు అలాగే ఆమె భర్త ఇటీవల కరోనా మహమ్మారికి కాటుకు బలయ్యారు. వారి పిల్లలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు కలిసి బోధన చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు. పర్వతగిరి మండలంలోని గుంటూరుపల్లి ఉన్నతపాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న దామెర రెబెకారాణి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మరియు ఆమె భర్త ఫాస్టర్ ఆనందం ఇటీవల కరోనాతో మరణించారు.మృతి చెందిన రెబెకారాణితో గతంలో తాడ్వాయి మండలంలోని బీరెల్లి కాటాపూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో కలిసిపనిచేసిన ఉపాధ్యాయులు రెబెకారాణి పిల్లలకు పరామర్శించి ఓదార్చారు ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. అలాగే వారికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు మనుజేందర్ రెడ్డి, ఫ్రాన్సిస్ జేవియర్, కిరణ్ కుమార్, మాలతి, సుమలత, సూర్యప్రకాష్ ,కర్నకంటి రామ్మూర్తి పాల్గొన్నారు.



# ప్రజా విజ్ఞప్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సుబేదారి (వరంగల్ అర్బన్ )నేటిధాత్రి:** ప్రజా విజ్ఞప్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రజా విజ్ఞప్తులు, పైళ్ల నిర్వహణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ సమస్యలపై విజ్ఞప్తులు సమర్పిస్తున్నట్లు, అట్టి సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. ఈ రోజు వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 98 విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ప్రజా విజ్ఞప్తులపై సమీక్ష చేసి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు తమ లక్ష్యాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవిన్యూ శాఖ - 47,గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్- 21,మహిళ, శిశు సంక్షేమ శాఖ -- 05, పంచాయితీ రాజ్ శాఖా - 03,వైద్య శాఖ-08, ఇతర శాఖల కు సంబంధించినవి - 14,మొత్తం 98బాలసదనం కు చెందిన చిన్నారులు కలక్టర్ కి రాఖీలు కట్టారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, అదనపు డి.సి.పి. రావు, ఏ.సి.పి. వేముల శ్రీనివాస్, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వాసుచంద్ర, జిల్లా ఆరోగ్య శాఖాధికారిణి డా. లలిత దేవి, డ్వామా భద్రు, డి.డబ్ల్యు.ఓ. సబిత, డి.ఈ.ఓ., నారాయణ రెడ్డి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, బిసి వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి, ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, ఉప సంచాలకులు, షెడ్యుల కులముల సక్షేమం నిర్మల, జిల్లా మైనారిటీ సక్షేమ అధికారి శ్రీను, జిల్లా పౌర సరఫర ఆధికారిణి వసంతలక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై కృష్ణవేణి, ఎ.డి. అగ్రికల్చర్ దామోదర్ రెడ్డి, సి.పి.ఓ సత్యనారాయణ రెడ్డి, ఎల్డిఎమ్ మురళిమోహన్, ఇతర అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మడెలయ్య దేవునికి పెద్ద బోనం

**కాజీపేట,నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని రాంపూర్ లో సంఘమిత్ర వెల్ఫేర్ సొసైటీ రజక కుల సంఘం ఆధ్వర్యంలో రజక కుల కుల దైవం మాడెలయ్య, ఇద్దమ్మ దేవుని పండుగ ను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగను పురస్కరించుకుని వేకువ జామునే భక్తి శ్రద్ధలతో మడేలయ్యా దేవుడిని పూజించి ధూపదీప నైవేద్యాలు సమర్పించి పెద్ద బోనంను సమర్పించారు. భక్తులు ఉదయం నుంచే స్వామి వారిని దర్శించుకొని మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సంఘమిత్ర వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చందరాజు శ్రీనివాస్,అధ్యక్షుడు చందరాజు మల్లయ్య, కుల పెద్దలు చందరాజు కొమురయ్య, వంగపల్లి వెంకటేష్, ఉప అధ్యక్షులు చందరాజు కుమార్, అయోధ్యా, ప్రధాన కార్యదర్శి చందరాజు వెంకటేష్, చందరాజు భూపాల్, జైపాల్, యాదగిరి, సునీల్, యమంకి కుమార స్వామి, పున్నాం లక్ష్మి నారాయణ, సాంబరాజు, సారయ్య, గణేష్, హరిభుషన్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల నిర్మూలనపై సమీక్ష సమావేశం

**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** జిల్లాలో ఆగష్టు 25 నుండి 31 వరకు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.సోమవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,86,324 మంది 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని, వారందరికి జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆదేశించారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను, 2 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఒక మాత్ర పూర్తిగా వేయించాలని అన్నారు. జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని అన్నారు. కొవిడ్ -19 నిబంధనలను పాటిస్తూ అల్బెండజోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలందరికి సగము మాత్రను నీటితో కలిపి ఇవ్వాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసి పూర్తిగా నమలమని చెప్పాలని, మాత్రలను ఇచ్చే సమయంలో త్రాగు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మాత్రలను ఇంటి బయటనే ఉండి పిల్లలకు వేయించాలని అన్నారు. మాత్రలు వేయు సమయంలో వారి ఇంటిలో ఎవరికైనా కోవిడ్ లక్షణాలు ఉన్నవ అనే విషయాన్ని కనుక్కోవాలని, ఎవరికైనా దగ్గు, జ్వరము, శ్వాస తీసుకొవడంలో ఇబ్బంది లాంటి కోవిడ్ లక్షణాలు ఉన్న పిల్లలకు మాత్రలు వేయవద్దని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్న పిల్లల వివరాలను సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కెంద్రాల వైద్యాధికారులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంపైతల్లిదండ్రులకు ,పిల్లలకు అవగాహన కల్పించాడానికి విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన ఆదేశించారు.విద్యా శాఖ, వివిధ సంక్షేమ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగ పరుచుకొనే విధంగా తగినచర్యలుతీసుకోవాలని ,సంబందిత శాఖలు సమన్వయంతో ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలోడియంహెచ్ వో డాక్టర్ లలితాదేవి,డీఇఒ నారాయణ రెడ్డి,డిప్యూటీ డియంహెచ్ ఓ యాకుబ్ పాషాడీయస్ ఒ కృష్ణా రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీత లక్ష్మీ ,సంక్షేమ శాఖ అధికారులు నిర్మల,శ్రీను,సబిత జిల్లా టిబి కంట్రోల్ అధికారి మల్లికార్జున్,,గోపాల్, ఉమా శ్రీ,రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల వేతనాలు పెంపు

## మంత్రి హరీష్ రావు కృతజ్ఞతలు

**నర్సంపేట, నేటిధాత్రి :** అంగన్వాడీ టీచర్స్, ఆయా లకు వేతనంలో 30 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (టీఆర్ఎస్ కెవి ) ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీఆర్ఎస్ కెవి రాష్ట్ర అధ్యక్షులు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ,అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో అంగన్వాడీల వేతనాలు బడ్జెట్ కంట్రోల్ నుండి ఎత్తివేయాలని, ప్రత్యేక పద్దు ఏర్పాటు చేసి ఉద్యోగులతో పాటు వేతనాలు అందించాలని కోరుతూ వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్డ్ రోజ్ లతో మాట్లాడి ఉద్యోగులతో పాటు వేతనాలు అందేటట్లు చూడాలి అని ఆదేశించారు.అలాగే మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా కమీషనర్ దివ్య దేవరాజన్ కలిసి కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కెవి నాయకులు విలాసకవి నిర్మల,వేదవతి,నాగలక్ష్మి, సుజాత, రమణ ఉన్నారు.



# ప్లాస్టిక్ వాడకదారులపై రూ 26 వేల 600 జరిమానా

## ఇన్ఫోర్స్మెంట్ అధికారుల ఆకస్మిక దాడులు

**వరంగల్, నేటిధాత్రి :** ప్రాంతాల్లో పారిశుధ్యం లోపం, ప్లాస్టిక్ వాడకందారులపై మహా నగర పాలక సంస్థ అధికారులు జరిమానాలు విధించారు. సోమవారం హన్మకొండ లోని కరీంనగర్ ప్రధాన రహదారి లో నయింనగర్, కలక్టరేట్హన్మకొండ చౌరస్తా నుండి పబ్లిక్ గార్డెన్స్ వరకు బల్దియా హన్మకొండ ఎన్ఫోర్స్మెంట్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్ గ్లాసులు , కవర్లు విక్రయిస్తున్న కిరాణా,వాణిజ్య దుకాణాల వ్యాపారులు, వాటిని ఉపయోగించిన తరువాత అక్కడే ఉన్న మురుగుకాలువల్లో పడేయడంతో వ్యర్థాలు పేరుకుపోతునన్నందున వారిపై జరిమానాలు విధించారు. సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి ఆదేశాల మేరకు సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ నేతృత్వంలో ఆకస్మిక దాడులు చేసి పలు దుకాణదారులకు రూ 4,600 జరిమానా లు విధించారు . ఈ దాడులలో శానిటరీ స్ ఇన్స్పెక్టర్ లు రవీందర్, గోల్కొండ శ్రీను, జవాన్లు ఎన్ఫోర్స్మెంట్ బృంద సభ్యులు తదితరులు ఉన్నారు.



# నేడు నీటి సరఫరా బంద్

## కొనసాగుతున్న మెయిన్ పైప్ లైన్ మరమ్మత్తు పనులు

**వరంగల్, నేటిధాత్రి :** వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ నుండి ఖాజిపేట వచ్చు మెయిన్ పైప్ లైన్ లీకేజీ ని సరిచేయు ప్రక్రియలో భాగం గా ఖాజిపేట ఏ. టి.ఎం.ముందర 750 ఎం.ఎం.డయా కు సంబంధించిన మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున ఫిల్టర్ బెడ్ పరిధి లోని ఖాజిపేట,ప్రశాంత్ నగర్,సిద్దార్థ నగర్,దర్గా,ఎఫ్.సి.ఐ.కాలనీ శ్యాయం పేట,భవాని నగర్, ఎన్.జీ.ఓ.స్ కాలనీ,వడ్డేపల్లి ప్రాంతాల్లో నేడు( మంగళవారం) నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా డి.ఈ.లు నరేంధర్, సంతోష్ బాబు లు సంయుక్త ప్రకటన చేస్తూ విజ్ఞప్తి చేశారు.

# బీసీల ధర్మ పోరాటం దీక్షను విజయవంతం చేయాలి

**కాజీపేట, నేటిధాత్రి:** నేడు మంగళవారం ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీల ధర్మ పోరాటం దీక్షను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అలకుంట్ల ఎల్లయ్య కోరారు. కాజీపేటలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళిత బంధు మాదిరే ప్రతి బీసీ కుటుంబానికి బీసీ బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. తొలగించిన 7861 మంది గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. న్యాయబద్ధంగా తలపెట్టిన బీసీల ధర్మ పోరాటం దీక్షలో ప్రతి ఒక్క బీసీ నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# డిటీఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి

## డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు పిలుపు

**వరంగల్ ,నేటిధాత్రి:** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హన్మకొండ మరియు వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో రేపు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంద , వర్ధన్నపేట మండలంలో భోజన విరామ సమయంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరిస్తూ డిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుకూరి దేవదాసు మాట్లాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల , విద్యా రంగ సమస్యల సాధనకై రేపు ధర్నా చేపట్టామని , ఏడేండ్లుగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో విద్యారంగం అత్యంత నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైంది. 7సం?లలో విద్యారంగంపై ఒక్క సమీక్ష కూడా జరగలేదు. 90 శాతానికి ఉపయోగపడే ప్రభుత్వ పాఠశాలల్ని నిర్వీర్యం చేస్తున్నారు. కెజి టు పిజి ఉచిత విద్యా నినాదాన్ని కనుమరుగు చేసి ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్నారు. అందులో భాగమే విద్యకు ఏటేటా నిధులను తగ్గింపు చేస్తున్నారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ మరిచిపోయారు.అర్హతలు కలిగి ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతుల ఊసేలేదు. పర్యవేక్షణాధికార వ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది. మరోవైపు ప్రభుత్వ ఉదారవాద విధానాల వల్ల విద్యా ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ విశృంఖలంగా పెరిగిపోతున్నది. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నదనే పేరిట, పాఠశాలల మూసివేతకు, విలీనానికి, హేతుబద్ధీకరణ చేయడానికి ప్రభుత్వం దురాలోచన చేస్తూ ఈనెల 12 న జీవో నంబర్ 25 తెచ్చింది. దీన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 6 సం?రాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేక, 3 సం?రాలుగా సాధారణ బదిలీలు లేక, మరియు దశాబ్దకాలంగా అంతర్ జిల్లా బదిలీలు కాక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి 22 మార్చి 2021న అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఐదు నెలలైనా ఇంతవరకు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరగలేదు. స్కూల్ అసిస్టెంట్లు, పండితుల అప్ గ్రేడెడ్ పోస్టులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారుల పోస్టులు వేలాదిగా ఖాళీలుగా ఉన్నాయి. కాబట్టి అడ్ హక్ విధానంలో యాజమాన్యాల వారిగా టీచర్లకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.పాఠశాలల అవసరాలు తీర్చడం , స్కావెంజర్ల నియామకం చేపట్టకపోవడం , పాఠశాలలో భౌతిక వసతుల కొరత తీవ్రంగా ఉంది. ఇంకా కొన్ని పాఠశాలల్లో సరిపడా గదులు లేవు. టాయిలెట్లు లేవు. నీటి సౌకర్యం లేదు. విద్యుత్ కనెక్షన్లు లేవు. వేలాది పాఠశాలల్లో అటెండర్లు లేరు. దీనికి తోడుగా గత రెండు సం?రాలుగా స్వచ్ఛత కార్మికుల (స్కావెంజర్ల) నియామకం లేదు. ఫలితంగా మొక్కల సంరక్షణ (హరిత హారం), పాఠశాల శుభ్రత ఇబ్బందిగా మారింది. తక్షణమే పాఠశాలలలో స్కావెంజర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల సాధనకు డిటీఎఫ్ చేపట్టిన ధర్నా లో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో యం.అశోక్, యం.ప్రభాకర్, వి.హేమ, లీలాబాయి , టి.అరుణ పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో ఫిర్యాదులు స్వీకరించిన బల్దియా అధికారులు

**వరంగల్, నేటిధాత్రి:** బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ, సిపి వెంకన్న, ఉప కమిషనర్ రవీందర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై విజ్ఞప్తులు సమర్పిస్తున్నట్లు, అట్టి సమస్యలపై సంబంధిత విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. సిటీజన్ బడ్డి ఆప్ యందు వివిధ విభాగాలలో పెండింగ్ లో ఉన్న వినతులు విభాగాధిపతులు వెంటనే వాటి పరిష్కార దిశగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులో కొన్ని: 1.ఇంటి నెం:19-10-345, వరంగల్ కు చెందిన శామీన్ గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ తమ కాలనికి గత 25 రోజుల నుండి త్రాగునీరు రావడం లేదని తాము మునిసిపల్ నల్లా పైననే ఆధారపడి ఉన్నామని తమకు తగిన పరిష్కారం చూపాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. 2.41వ డివిజన్ కు చెందిన విశ్వనాథ కాలనీ హౌజింగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ మాస్టర్ ప్లాన్ లో విశ్వనాథ కాలనీ సాంకేతిక లోపం కారణంగా గ్రీన్ జోన్ గా నమోదు చేయబడినది. కానీ తమ కాలనీ ని రెసిడెన్షియల్ జోన్ గా సవరించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 3.ప్రశాంత్ నగర్ కాలనీ, వడ్డేపల్లి కి చెందిన నాగరాజా రావు గ్రీవెన్సు లో ఫిర్యాదు చేస్తూ అక్షర ఇంఫ్రా డెవెలపర్స్ వారు అక్షర ఎంక్లేవ్ వారు తమ భూమిని ఆక్రమించి అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారు. కావున తన భూమిలో జరుగుతున్నా అక్రమ నిర్మాణాన్ని ఆపాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 4.ఇంటి నెం.15-4-257, మట్టేవాడ, వరంగల్ కు చెందిన బాలరాజు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ ఇంటి నెం.15-4-254 నుండి ఇంటి నెం.15-4-257 వరకు మౌళిక సదుపాయాలు అయిన రోడ్డు, సైడ్ కాల్వ, మంచినీటి పైప్ లైన్ లను కల్పించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 5.ఇంటి నెం.4-2-309/1, సుభాష్ నగర్, కొత్తూర్, హన్మకొండ కు చెందిన ఆర్.శ్రీనివాస్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ తమ కాలనీలో రోడ్డు ఆక్రమణకు గురి అవుతున్నదని, బల్దియా వాళ్ళు రోడ్డు హద్దులను నిర్ణయించి, రోడ్డు వేయించగలరని తమ ఫిర్యాదులో ఫిర్యాదు చేశారు. 6.ఇంటి నెం.1-9-24, జులైవాడ, హన్మకొండ కు చెందిన భరత్ కుమార్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ సిగ్మా జూనియర్ కాలేజీ వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమ నిర్మాణం చేపడుతున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 7.56వ డివిజన్, కాజీపేట, రహ్మత్ నగర్ వాసులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ ఎండి.ఖలీమ్ వ్యవసాయ భూమిని అక్రమంగా లే-అవుట్ చేసి, డ్రైనేజి ని, ప్రార్థన మందిరం దారిని ఆక్రమించి, అక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్నారని దానిపై తగిన చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 8.ఇంటి నెం.2-8-287, రాఘవేంద్రనగర్, హన్మకొండ, దళిత బహుజన వెల్ఫేర్ సొసైటీ కి చెందిన ఎన్.ప్రవీణ్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ గోళి రణధీర్ రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ కట్టడాలను నిర్మిస్తున్నారని, అతని పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. 9.4వ డివిజన్, జ్యోతిబర్ నగర్, పేజ్-2, హనంకొండ కు చెందిన కాలనీ వాసులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ తాము గత 12 సంవత్సరాల నుండి ఇక్కడ నివాసం ఉంటున్నామని, తమకు ఆధార్ కార్డు, ఓట్లు హక్కు ఇక్కడే కలిగి ఉన్నాయని, బల్దియా నుండి ఇంటి నెంబర్లు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 10.ఇంటి నెం.55-1-172/2, రామారం, భీమారం కు చెందిన కోడెపాక సాయన్న గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ భీమారం(రామారం) లో జగతి గార్డెన్ ప్రక్కన 55-1-172/2 ఇంటి ప్రక్కన బురద మడుగు వలన వారికి చాలా ఇబ్బందిగా ఉందని తగిన చర్యలు తీస్కోవాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 11.నెహ్రూ కాలనీ, మెట్టుగుట్ట రోడ్డు, మడికొండ కు చెందిన కాలనీ వాసులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ ఇంటి నెం.30-2-403/ఏ(పాతది) కి చెందిన రమణమూర్తి రొద్దును ఆక్రమించి ఇల్లు కట్టుకొనుట వలన రోడ్డు ఇరుకుగా మారి ఇబ్బందులు తలెత్తున్నాయని, కావున యట్టి అక్రమణను తొలగించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. 12. ఇంటి నెం.2-5-460, ఎస్వి కాలనీ, రోడ్డు నెం.4, నక్కల గుట్టకు చెందిన గోపీనాథ్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తూ, ఇంటి నెం.2-5-449 మరియు ఇంటి నెం.2-5-460 ల ప్రక్కన గల ఖాళీ ప్లాటులో వెంకటేశ్వర్ రెడ్డి అను వ్యక్తి బల్దియా అనుమతికి విరుద్ధంగా భవన నిర్మాణం చేస్తున్నారని దానిపై తగిన చర్యలు తీసుకోవాలని తమ ఫి9ర్యాదులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులు విభాగాల వారిగా: టౌన్ ప్లానింగ్:17ప్రజారోగ్య విభాగం:05 పన్నుల విభాగం:06ఇంజనీరింగ్:05మొత్తం:33ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓ. కిషోర్, హెచ్.ఓ. ప్రిసిల్లా, ఈ.ఈ లు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

నేటిధాత్రి

# దీక్షను జయప్రదం చేయండి

**టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ పిలుపు**



**డెస్క్,నేటిధాత్రి:** దళిత గిరిజన ఆత్మగౌరవ దీక్ష ఈ నెల 24 మరియు 25 మంగళవారం మరియు బుధవారం రెండు రోజుల మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి లో జరుగు దీక్షను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో పార్టీ శ్రేణులను కోరారు. ఈ నేపథ్యంలో దళిత గిరిజన ఆత్మ గౌరవ పేరిట రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యర్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా దీక్ష చేపట్టినట్లు తెలిపారు. దరిమిల ఈ నెల 24 మరియు 25 మంగళవారం మరియు బుధవారం రెండు రోజుల దీక్షను మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి గ్రామంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. వెరసి దీక్షలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు ఏఐసీసీ సభ్యులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళిత గిరిజనలపై వారి సమస్యలు ఇతరత్రా దానిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటు సమస్యల పరిష్కారానికి దీక్షను చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని సాదిక్ ఈ సందర్భంగా కోరారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

**ఎంసీపీఐ(యూ)వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శి పనాస ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్**



**వరంగల్,నేటిధాత్రి:** భూకబ్జాదారులను శిక్షించి ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని ఎంసీపీఐ(యూ)వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శి పనాస ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఎంసీపీఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఖిలా వరంగల్ మండల తహశీల్దార్ మంజుల కు వినతిపత్రం అందజేసిన సందర్భంగా పనాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను, చెరువులు కుంటలను అధికార పార్టీ అండదండలతో దర్జాగా కబ్జాలు చేస్తున్న భూ భకాసురులు అక్రమంగా కోట్లాది రూపాయలను సంపాధిస్తున్నారని అన్నారు, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్యాక్రాంతం అయిన భూములను వెంటనే స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని లేదంటే కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు, నర్సంపేట లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వ్యాపారం చేస్తుంటే అడ్డుకుని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పోరాడుతున్న ఎంసీపీఐ పార్టీ నాయకత్వం పై అక్రమ కేసులు పెట్టిన నర్సంపేట తహశీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని , అన్యాక్రాంతం అయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే ఎంసీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు, ఈ సందర్భంగా ఎంసీపీఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి సుంచు జగదీశ్వర్, మహాత్మా జ్యోతిభా పూలే న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఎంసీపీఐ నాయకులు గోరంటల శరత్ బాబు , ఐతం నగేష్ లు పాల్గొన్నారు

# తెరాస అభ్యర్థి గెలుపు ఖాయం

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**




కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి : హుజూరాబాద్ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుపు ఖాయమని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హుజరాబాద్ లో గెల్లు శ్రీనివాస్ యాదవ్ గెలుపు ఖాయమైందన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 2001 నుండి ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టంకట్టారని గుర్తు చేశారు. ఈటల రాజేందర్ రాజీనామా ఎందుకు చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ కష్టపడే వ్యక్తని. పేదల బాధలు తెలిసిన వ్యక్తన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. బిజెపి పార్టీ బడా జుట్టు పార్టీ అన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను ఎందుకు రద్దు చేయలేకపోతున్నారో చెప్పాలన్నారు. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. పుట్టిన పిల్లలకు కేసిఆర్ కిట్టును అందించడం కూడా జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటిని సకాలంలో అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని తెలిపారు. పిల్లల కోసం గురుకుల పాఠశాలను స్థాపించి ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దళితబంధు పథకం ద్వారా దళితులకు నేరుగా అకౌంట్లో డబ్బులు జమ చేసి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, ఎక్కటి సంజీవరెడ్డి, రామ్ స్వరన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తా కందికట్ల అనిల్



**పర్వతగిరి.నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి హాజరైన పర్వతగిరి మండలానికి చెందిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ కాంగ్రెస్ పార్టీ ఆశయాలకొరకు మా వంతు కృషి చేస్తాం అన్నాడు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి గారి ఆధ్వర్యంలో శంషాబాద్ (హైదరాబాదు) నగరంలో జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్ ,టిపిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , ఏఐసిసి కార్యదర్శి,యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి కృష్ణ అల్లవారు ,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ , జాతీయ కార్యదర్శి మరియు తెలంగాణ ఇంచార్జి సుమయ తబ్రేజ్ , జాతీయ ప్రధాన కార్యదర్శులు మరియు తెలంగాణ ఇంచార్జ్ రవీంద్ర దాస్ , జాతీయ కార్యదర్శులు అనిల్ కుమార్ యాదవ్ , సంతోష్ కోలుకొండ గార్లతో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో టిఆర్ఎస్ నాయకులు



**గూడూరు,నేటిధాత్రి:** మండలంలోని లక్ష్మి పురం గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు అజ్మీర బిచ్చ కుమారుడి వివాహానికి హాజరైన టిఆర్ఎస్ పార్టీ మండల బృందం చీదురు వెంకన్న వాంకుడోత్ కటార్ సింగ్ నాయక్ మండల కో-ఆప్షన్ ఎండి రహీం పాష భానోత్ నరసింహ నాయక్ మండల యూత్ అధ్యక్షులు కోడి రవి కాల్ సాని వేణు మాధవ రెడ్డి ఎడ్ల రమేష్ బోడ ఎల్లయ్య మాదిగ భూక్య సురేష్ నాయక్ సంపంగి రామన్న తదితరులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అనేక మార్పులు

- పైసా ఖర్చు లేకుండా నిష్పక్షపాతంగా సంక్షేమ ఫలాలు
- మంచిచేసే వారికి అండగా ఉండండి అభివృద్ధిని చూడండి
- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య?



**డెస్క్,నేటిధాత్రి:** ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధిని కొనసాగిస్తామని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు, సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 134 మంది లబ్ధిదారులకు సుమారు 1 కోటి 35 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అనేక మార్పులతో అభివృద్ధిలో అగ్రగామిగా నిలించిందని ఆయన అన్నారు, పైసా ఖర్చు లేకుండా నిష్పక్షపాతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఆయన అన్నారు,ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గం సస్యశ్యామలంగా చేస్తానని ఆయన తెలిపారు, పేదప్రజల సంక్షేమం విషయంలో వెనకడుగు వేసేదిలేదని ఆయన స్పష్టం చేసారు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధిని కొనసాగిస్తామని ఆయన తెలిపారు, నేను మీరు మనమంతా అనే నినాదంతో ఈ ప్రాంతాభివృద్ధికి తోడ్పడుదామని ఆయన సూచించారు,మంచిచేసే వారికి అండగా ఉంటే అభివృద్ధి అంటే ఎలా ఉ ంటుందో చూడొచ్చని ఆయన తెలిపారు..

# భూమయ్యకు ఆచార్య పేర్వారం జగన్నాథం స్మారక పురస్కారం



**కేయూ క్యాంపస్ ,నేటిధాత్రి:** సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగంలో ఆచార్య పేర్వారం జగన్నాథం ఫౌండేషన్ కన్వీనర్ ఆచార్య బన్న అయిలయ్య అధ్యక్షతన "ఆచార్య పేర్వారం జగన్నాథం స్మారక పురస్కారం - 2021" సభలో ముఖ్య అతిదిగా కే యు వీ సి ఆచార్య రవేేష్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తీ కంటే వ్యవస్థ ముఖ్యం అని వైస్ ఛాన్సలర్ ఆచార్య రమేష్ అన్నారు. సాహిత్య రంగంలో ఆచార్య పేర్వారం కృషి మరువలేనిది, సాహిత్య చరిత్ర ను పునః సమిక్షించాలి, కవి సామజిక రుగ్మతలను తన అసంతృప్తిని సాహిత్యం ద్వారా తెలుపుతాడు అన్నారు. 2021 సంవత్సరానికి ఆచార్య పేర్వారం జగన్నాథం స్మారక పురస్కారంను విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు మరియు పూర్వపు తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్యను శాలువా, పూలమాలతో సన్మానించి పారితోషికంతో అందచేసారు. ఈ సందర్భంగా ఆచార్య అనుమాండ్ల భూమయ్య సంకలనం "మకర హృదయం" పుస్తకాని వైస్ ఛాన్సలర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ సీతారం, పూర్వపు పాలకమండలి సభ్యులు ముచ్వా శ్రీనివాసరావు, ప్రముఖ కవి ప్రసేన్, డాక్టర్ పేర్వారం శంకర్ రావు, డాక్టర్ పేర్వారం శ్రీనాద్, విభాగ అధిపతి డాక్టర్ పతంగి వెంకటేశ్వర్లు, డాక్టర్ జ్యోతి, ఆచార్య రామచంద్రం, ఆచార్య టి యాదగిరి రావు, డాక్టర్ మంతిని శంకర్, డాక్టర్ ఆగపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల నైపుణ్య శిక్షణ కు దరఖాస్తుల గడువు పొడగింపు

సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: తెలంగాణ ప్రభుత్వం వారు వివిధ శిక్షణ కోర్సులకు క్రింద ప్రముఖ సంస్థల ద్వారా ప్లేస్ మెంట్ ఓరియంటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం బోధించుటకు అర్హత గల వికలాంగులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోర బడుచున్నవి .కోర్సుల వివరాలు దరఖాస్తు ఫారం, అర్హత ప్రమాణాలు మొదలైనవి వెబ్ సైడ్ www.wdsc.telangana.gov.inలో చూడవచ్చు. శిక్షణ రెసిడెన్షియల్ ,భోజనం ఉచితంగా అందించబడుతుంది.ఇతర డాక్యుమెంట్లతో పాటు తగు విధంగా పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని wdskilldevelopment @gmail com కుమెయిల్ చేయాలి లేదా డైరెక్టర్ వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం, వికలాంగుల సంక్షేమ భవన్ నల్గొండ రోడ్స్, మలక్ పేట్ హైదరాబాద్ వారికి పోస్టు ద్వారా పంపాలి. దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి తేదీ 31 .8 .2021 .సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే .ఫోన్ నెంబర్ 040-24559048

# బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి



**వెల్గటూర్,నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. మేనేజర్ సతీష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బ్యాంక్ సేవల్ని వినియోగిం చుకోవాలని కోరారు. క్రాప్ లోన్లు,రెన్యువల్, ప్రధాన మంత్రి యోజన భీమా,జనరల్ ఇన్సూరెన్సు తదితర సేవలు ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు నోట్ బుక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాందేని రమ-కోటయ్య, మాజీ సర్పంచ్ అల్లమ్ శంకరయ్య, గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# పాదయాత్ర విజయవంతం చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,నేటిధాత్రి:** ఉదయం 11 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు తీన్మార్ మల్లన్న టీం కార్యాలయంలో పి రాజీవ్ కుమార్ జిల్లా కన్వీనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు అట్టి సమావేశానికి పుల్లూరు నాగయ్య రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర తీన్మార్ మల్లన్న కమిటీ క్రమశిక్షణ సంఘం చైర్మన్. మొహమద్ రియాజ్ రాష్ట్ర కమిటీ మెంబర్ ముఖ్య అతిథులుగా హాజరై తీన్మార్ మల్లన్న అలంపూర్ నుండి 29వ తారీకు నా చేపట్టే పాదయాత్ర కి భారీఎత్తున ప్రజలు తరలి రావాలి అని అట్టి పాదయాత్ర విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు అందరూ చర్చించి అటు పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా అలంపూర్ నుంచి జరిగే జరిగే పాదయాత్రకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలకాలని పుల్లూరు నాగయ్య. మొహమ్మద్ రియజ్. పి రాజు కుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జయప్రదం చేయగలరు అని ఏ నరేష్ పాల్వంచ. జి అప్పలనాయుడు. కే సురేష్. రాజశేఖర్. పవన్ కుమార్. జ్యోతి. పద్మ. శ్రావణ్. అజయ్ తదితరులు పాల్గొన్నారు

# నర్సింహ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యేలు



**ఉమ్మడి వరంగల్ జిల్లా,నేటిధాత్రి:** టి న్యూస్ బ్యూరో బట్టపోతుల ప్రదీప్ తండ్రి చండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బట్టపోతుల నర్సింహ దశదినకర్మ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య,తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మునుగోడు మండలంలోని వెల్మకన్నే గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..

# పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మాత్ర పంపిణీ

**డెస్క్,నేటిధాత్రి:** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం 25 నుండి 31 ఆగస్టు 2021 వరకు జరుగును వరంగల్ జిల్లాలో జాతీయ నులిపురుగుల కార్యక్రమమును ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాలు 434 మంది పిల్లలకు అందించడానికి అందించడానికి శిక్షణ పొందిన శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది ద్వారా నిర్వహించబడును వీరంతా కోవిడ్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటిని ప్రతి ఇంటిని సందర్శించి ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వయస్సు పిల్లలకు సగం మాత్ర సగం ఆల్బెండజోల్ మాత్రలు రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలకు పూర్తి మాత్ర పంపిణీ చేస్తారు పిల్లలు మాత్రం నమిలి మింగాలి ఒకవేళ పిల్లలు మాత్రం మింగలేని స్థితిలో ఉంటే పొడిచేసి పొడి నీటిలో కలిపి సులభంగా త్రాగించాలి ఈ ఆల్బెండజోల్ మాత్రలు వలన పిల్లలకు కడుపులోని నులిపురుగులను నులిపురుగులను నివారించ బడును ఈ మాత్ర తీసుకోవడం వలన ఈ మాత్ర తీసుకోవడం వలన ఈ మాత్ర తీసుకోవడం వలన ఇలాంటి సమస్యలు రావు ఈ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ల పర్యవేక్షణ 108 సిబ్బంది పర్యవేక్షణ 1 0 4 పర్యవేక్షణ ఉంటుంద ఉంటుంది ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ తెలిపినారు.

# ఎమ్మెల్యే సతీష్ కుమార్ రాజీనామా చేయాలి



**డెస్క్,నేటిధాత్రి:** హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు రాజీనామా చేయాలి పీవై ఎల్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ నాయక్ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ రాజీనామా చేస్తే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని రాష్ట్ర కార్యదర్శి సంతోష్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని ఏళ్ళు గడుస్తున్నా పేద ప్రజలకు డబుల్ బెడ్ రూములు రాలేదని దళితులకు 3 ఎకరాల భూమి రాలేదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాటలకు మాత్రమే పరిమితం అవుతున్నారు తప్ప చేతుల్లో ఏమీ లేదన్నారు నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలకు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండల పరిధిలోని కపూర్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో భూములు రజాకార్ల పేరు పైన ఉన్నాయని రజాకార్ నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్టు రికార్డుల కే పరిమితం చేసింది కానీ ఆ భూములకు పేద గిరిజనులకు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు రజాకార్ల భూముల విషయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు రజాకార్ల వారసులకు కుమ్మక్కయ్యారని అన్నారు అందుకే రజాకర్ల భూముల విషయంలో సతీష్ బాబు ఎప్పుడు కూడా అసెంబ్లీలో ప్రస్తావించరు అని ఆయన గుర్తు చేశారు హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది అన్న ఎమ్మెల్యే సతీష్ బాబు ఎక్కడ నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి పంచారు చూపెట్టాలని ఏ గ్రామంలో డబుల్ బెడ్ రూములు ఇచ్చారు చూపెట్టాలని చెప్పాలని సవాలు విసిరాడు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు ప్రకాష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999